తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
3 ఏప్రిల్ 2025
పేజీలు : 9

## పేదలందరికీ
# సన్న బియ్యం పంపిణీ

### ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి



**ఖిల్లా ఘనపురం, 02 ఏప్రిల్ (జనం సాక్షి) :** పేదలందరికీ సన్న రకం బియ్యంను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక 2ని రేషన్ దుకాణంలో బుధవారం ఉచిత సన్న రకం బియ్యం పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే వెంట ఆడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ. సుబ్రహ్మణ్యం, తాహిషీల్దార్ సుగుణ, ఎంపిడిఓ వెంకటాచారి,ఉప తాహిషీల్దార్ లక్ష్మి కాంత్, కార్యదర్శి రవి తేజ, వెంకట్రావు, వనపర్తి జిల్లా దిశా కమిటీ మెంబర్ మూడవత్ రవి నాయక్,ఆగారం ప్రకాష్, క్యామ రాజు,తదితరులు పాల్గొన్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 2 (జనం సాక్షి)** ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన సన్నరకం బియ్యాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. బుధవారం గద్వాల కేంద్రంలోని 35వ, 26వ వార్డుల్లో, ధరూర్ మండలంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించి, లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రతను మెరుగుపరిచేందుకు, ఉగాది పండుగ కానుకగా నాణ్యమైన సన్న బియ్యా న్ని ఉచితంగా పంపిణీ చేసే ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాటాడుతూ మార్కెట్‌లో కిలో రూ.40 విలువైన సన్న బియ్యాన్ని పేదలకు ఉచితంగా అందించడం ప్రభుత్వ సంకల్ప బలానికి నిదర్శనమని తెలిపారు.

ప్రభుత్వం ఉచితంగా అంది స్తున్న ఈ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు అమ్మ కుండా, కేవలం తమ అవసరాలకు మాత్ర మే వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి అర్హత గల లబ్ధిదారులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. త్వరలోనే ప్రజలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగు తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, డిసిఎస్ఓ స్వామి కుమార్, రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో..

# అభివృద్ధిలో అగ్రగామిగా మెదక్

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2 (జనం సాక్షి):** అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ నియోజకవర్గం అగ్రగామిగా నిలుస్తుందని నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు. బుధవారం నాడు జిల్లాలోని రామాయంపేట మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. దామం చెరువు గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో సుమారు రూ.14.50కోట్లతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేశారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రామాయంపేట పట్టణ, మండల అభివృద్ధికి 30 కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం జరిగిందని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినట్లు చెప్పారు. ఈరోజు ప్రత్యేకంగా 14 కోట్ల 50 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రామాయణపేట పట్టణంలో గత పది సంవత్సరాల్లో చేయని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగినట్లు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ వార్డులలో సన్న బియ్యం పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుతో నిరుపేదలకు సన్నబియ్యంతో కూడిన ఆహారం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట తాసిల్దార్ రజిని, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి,సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 విజేతలకు సజ్జనార్ సన్మానం



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 2, (జనం సాక్షి):** టీజీ పిఎస్సి గ్రూప్ 1లో ర్యాంకులు సాధించిన ఆర్టీసి కార్మికుల బిడ్డలను బుధవారం హైదరాబాద్‌లో యి ఎస్ ఆర్టీసి ఎండి.వి సి సజ్జనార్ ఘనంగా సన్మానించారు. నారాయణపేట ఆర్టీసి దిపోలో పని చేస్తున్న ఇద్దరు కార్మికుల కూతుళ్ళు టీజి పిఎస్సీ గ్రూప్ 1లో అసమాన ప్రతిభ కనబరిచి ఒకర్ డిప్యూటీ కలెక్టర్‌గా మరొకరు డీస్పిగా ఉద్యోగాలు సాధించారు. నారాయణపేట డిపోలో కండక్టర్‌గా పని చేస్తున్న ఎరుకలి శ్రీనివాస్ కూతురు మొదటి కుమారి వీణ 484.5 మార్కులతో 118 వ ర్యాంకు సాధించింది.మల్టీ జోన్ లో 3వ ర్యాంక్సాధించింది.అలాగే డిపోలో ట్రాఫిక్ డిప్యూటీ సూపరింటెండ్‌గా పనిచేస్తున్న వాహిద్ కూతురు ఫాహీమినా ఫైజ్ 126వ ర్యాంక్ సాధించింది.వారిని వారి తల్లిదండ్రులను ఎం డి. సజ్జనార్ హైద్రాబాద్ కు పిలిపించుకుని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సజ్జనార మాట్లాడుతు నారాయణపేట డిపో నుంచి ఇద్దరు,వనపర్తి డిపో నుంచి ఒకరు గ్రూప్ 1లో సత్తా చాటడం ఆర్టీసి కే గర్వకారణమని అన్నారు.ఆర్టీసి కార్మికులుగా తీరిక లేకుండా ఉద్యోగం చేస్తూ పిల్లల భవిష్యత్తుకి పాటుపడి వారిని తీర్చిదిద్దిన తల్లిదండ్రుల కృషి అభినందనీయం అన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్ ఎం లు,ఈ డి,డి ఎం లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**చిన్నశంకరంపేటఏప్రిల్ 2(జనం సాక్షి)** చిన్నశంకరం పేట మండలంలో 10వ తరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. చందంపేట, సూరారం, ధర్పల్లి, మిర్జాపల్లి, మడూర్, శాలిపేట, మోడల్ స్కూల్, కస్తుబా గాంధీ విద్యాలయ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు 428 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఆరు పరీక్షలకు హాజరయ్యారు. చివరి రోజు అయిన బుధవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షలను విద్యార్థులు ఉత్సాహంగా రాసి జెడ్పి పాఠశాలలో విద్యార్థులు సంకేతం, ఆనందోత్సవాలు నిర్వహించారు.



# పోరాట యోధుడు పాపన్న గౌడ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 2 (జనం సాక్షి)** బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 315 వ, వర్ధంతి కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా నిర్మల ఎగారెడ్డి , కలెక్టర్ క్రాంతి వల్లూరి మాట్లాడారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. డిఆర్ఓ పద్మజ రాణి, జిల్లా బిసి సంక్షేమ అధికారి జగదీష్,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2 (జనం సాక్షి ):** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ నగేష్, బీసీ సంఘం నాయకులతో కలిసి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ



సన్న బియ్యం పంపిణీ చేసిన
కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్

**సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం**
**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్**

**మాగనూర్, ఏప్రిల్ 2, (జనం సాక్షి):** తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో సన్నబియ్యం పంపిణీ పేదలకు వరమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు దండు ఆనంద్ అన్నారు. ఎమ్మెల్యే శ్రీహరి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీనీ ప్రారంభించారు. తహసిల్దార్ సురేష్ కుమార్ , శ్రీశైలం , రేషన్ డీలర్ నారాయణ , పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి. ముష్టి లక్ష్మన్న. ఉజ్జెలి కృష్ణయ్య.మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంకర్ లింగం. శివరామరెడ్డి. మాజీ సర్పంచ్ పెద్దింటి రాజు నాయకులు పాల్గొన్నారు.

**సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం : షేక్ సర్ఫరాజ్**

**కృష్ణ, ఏప్రిల్ 02 (జనం సాక్షి):** తినే సన్నబియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా పేదల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం చారీత్రాత్మక నిర్ణయం అని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సర్ఫరాజ్ అన్నారు. ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపడుతుందని తెలిపారు.

**పేదలకు నాణ్యమైన సన్నబియ్యం : అదనపు కలెక్టర్ బెన్ షా లాం**

**కృష్ణ, ఏప్రిల్ 02 (జనం సాక్షి):** పేద ప్రజలకు ప్రభుత్వం నాణ్యమైన సన్న బియ్యం అందజేస్తున్నదని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలం తెలిపారు. కృష్ణా మండలంలో చౌక ధర దుకాణం లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదలకు బియ్యం పంపిణీ చేశారు.

**టేక్మాల్ మండల కేంద్రంలో** సన్న బియ్యం పథకాన్ని తహసిల్దార్ తులసి రామ్ ప్రారంభించారు. నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తుందని, తెల్ల రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఆర్టిఏ మెదక్ జిల్లా సభ్యులు మల్లారెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లంపల్లి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, ఆకులపల్లి పాపయ్య, సుధాకర్, ఆశిలి సాగర్,మజార్, శివ మల్లయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం : షేక్ సర్ఫరాజ్



సన్న బియ్యం పంపిణీ చేసినఅదనపు కలెక్టర్ బెన్ షా లాం



పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన రంగు అశోక్ గౌడ్



పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**న్యాల్ కల్ మండలంలో..**

న్యాల్ కల్, ఎప్రిల్ 02, (జనం సాక్షి) : మండలంలోని ముంగి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బీ.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కే. భాస్కర్ రెడ్డిలు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నభిసాబ్, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

**పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసిన రంగు అశోక్ గౌడ్**

**నంగునూర్ ఏప్రిల్ 2 జనం సాక్షి** మండలంలోని పాలమాకుల గ్రామంలో రేషన్ షాప్‌లో సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ నంగునూరు మండల ఉప అధ్యక్షులు రంగు అశోక్ గౌడ్, ఆర్ఐ లింగమూర్తి ప్రారంభించారు. గ్రామ శాఖ అధ్యక్షులు , దండవేణి రాజేందర్,రాములు,చంద్రం, మహేష్, రవి, రాములు,రాజు లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ధర్మపూర్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం**

**రాయికోడు, ఏప్రిల్ 2, (జనం సాక్షి)** మండల పరిధిలోని ధర్మపూర్ గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పాటిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాంత కుమార్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి లు చౌక ధరల దుకాణం వద్ద టెంకాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండురంగ రెడ్డి, నాయకులు వెంకటరెడ్డి, ఉస్మాన్, కాజ మీయా, చాంద్ సాబ్, వాహిద్‌అలీ, మునిరొద్దీన్, గొల్ల మల్లయ్య, బస్వరాజు, తదితరులు పాల్గొన్నారు.

**సన్నబియ్యం పంపిణీ ప్రారంభం చేసిన వజ్రోజు, బైతి**

**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 :** రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం కమలయాపల్లి గ్రామంలో కొమురవెల్లి మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి,మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ బైట శ్రీనివాస్‌లు ప్రారంభించారు. కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొలుపుల రాజేష్, గంధమాల కనకయ్య, పరుశరాములు, భాస్కర్, కొలుపుల మల్లయ్య,రాములు, ఏంటే బాపురాజు, యూత్ అధ్యక్షులు కొలుపుల రాములు, కొలుపుల యాదగిరి, కొలుపుల తిరుపతి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొలుపుల నర్సింలు, కాళీ కనుకయ్య, గడ్డం శ్రీనివాస్, సిరిమల్లె తిరుపతి పాల్గొన్నారు.

**సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు**

**మానవపాడు, ఏప్రిల్ 2 (జనం సాక్షి ) :** అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని తక్కశిల,మద్దూరు, ఇమాంపురం గ్రామాలలో ఎమ్మెల్యే విజయుడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, అలంపూర్ యువజన నాయకుడు ఆర్ కిషోర్,రవి ప్రకాష్ గౌడ్ ,ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

**హరిదాస్ పూర్‌లో సన్న బియ్యం పంపిణీ**


**కొండాపూర్ ఏప్రిల్ 2 (జనం సాక్షి) :** మండల పరిధిలోని హరీదాస్ పూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిషాత్మకంగా అమలు చేస్తున్నటువంటి సన్న బియ్యం పథకాన్ని బుధవారం సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు,మండల తహసిల్దార్ అనిత, ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్ ఆధ్వర్యంలో చౌక ధరల దుకాణం వద్ద టెంకాయ కొట్టి ఉచిత సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, మల్ రెడ్డి జయరాములు,నర్సింలు, కిషన్ నాయక్, అశోక్,గోపాల్, ప్రవీణ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి**

**తూప్రాన్ ఏప్రిల్ 2( జనం సాక్షి):** రేషన్ కార్డుల ద్వారా ఇచ్చే సన్న బియ్యాన్ని రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి తెలిపారు. తూప్రాన్లు సన్న రేషన్ డిజైన్ కార్యక్రమాన్ని పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ,మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, పల్లెర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**సన్నబియ్యం పంపిణీ చేసిన నర్సన్ గౌడ్**

**మానవపాడు, ఏప్రిల్ 2 (జనం సాక్షి)** కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సన్ గౌడ్ ఉండవల్లి మండల పరిధిలోని మారమునగాల గ్రామంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు.



ధర్మపూర్‌లో సన్న బియ్యం పంపిణీ ..



న్యాల్ కల్ మండలంలో..





సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు



సన్న బియ్యం పంపిణీ చేసిన సుహాసిని రెడ్డి



టేక్మాల్ మండల కేంద్రంలో





సన్నబియ్యం పంపిణీ ప్రారంభం చేసిన వజ్రోజు, బైతి



హరిదాస్ పూర్‌లో సన్న బియ్యం పంపిణీ



సన్నబియ్యం పంపిణీ చేసిన నర్సన్ గౌడ్

# ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించాలి




**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 2(జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇళ్లను త్వరగా నిర్మించాలని జిల్లా కలెక్టర్ .యం సంతోష్ అన్నారు. బుధవారం నాడు అనంతరం కలెక్టర్ ఎంపిడిఓ కార్యాల యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాల నిర్మాణపు పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనుల కోసం ఉపయోగిస్తున్న సామగ్రి పనుల నాణ్యత, నిర్మాణ విధానాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నందున, ఈ నమూనా గృహాన్ని ప్రజలు ప్రత్యక్షంగా పరిశీలించి, తక్కువ ఖర్చుతో సొంత ఇళ్లు నిర్మించేందుకు ప్రేరణ పొందేలా చేయాలని పేర్కొన్నారు. ఈ మోడల్ గృహం ద్వారా ప్రజలకు నిర్మాణ విధానం స్పష్టంగా అర్థమవుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 5 లక్షల లోపు వ్యయంతో ఇళ్లను నిర్మించేందుకు వారు సులభంగా ప్రణాళిక రూపొందించుకోగలరని తెలిపారు. అందువల్ల పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందు బాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,ధరూర్ తహసీల్దార్ భూపాల్ రెడ్డి, డిసిఎస్ఓ స్వామి కుమార్, ఎంపీడీఓ సుజాత, రేషన్ డీలర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి

**- ఎమ్మార్వోకి బిజెపి నాయకులు వినతి**



**ఉర్కొండ ఏప్రిల్ 2 (జనం సాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యానికి సంబంధించిన ప్రచార బ్యానర్లలో కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే పెడుతున్నారని ప్రధానమంత్రి మోడీ ఫోటో కూడా పెట్టాలని తహసిల్దార్ రామ కోటికి బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరశురాం, దుబ్బ రాములు, బ్రహ్మాచారి , మండల ఉపాధ్యక్షులు శివ, శ్రీను ముత్యాలు, లక్ష్మణ్ గౌడ్, సందీప్ కుమార్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన చారిత్రక బావిని సందర్శించిన రాజా వంశీయులు

**కొత్త బావిని పునరుద్ధరిస్తామని రాజ కుటుంబాలకు హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్**



**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 2 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని పురాతన కట్టడాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజ కుటుంబాల వారసులు కొత్త బావిని పునరుద్ధరించాలని గత రెండు నెలలుగా జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళనలు కలిగిస్తున్నాయని గద్వాల పట్టణంలోని పురాతనమైన కొత్త బావినీ అలాగే అన్ని కట్టడాలను సంరక్షించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్‌ను గద్వాల సంస్థానాధీశులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ సంస్థానాధీశుల కుటుంబాలతో మాట్లాడుతూ పట్టణంలోని ఇతర బావుల్ని ఎలా సంరక్షించామో అదే మాదిరిగా కొత్త బావిని కూడా సంరక్షించి పర్యాటక కేంద్రంగా మారుస్తామని అన్నారు. రాజ కుటుంబాల వారసులు విక్రమ సువాసినీ రెడ్డి,వెంకటకృష్ణారెడ్డి,వెంకటాద్రి రెడ్డి.విక్రమ్ సింహారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ రాజ కుటుంబాలమైన మేము ఏనాడు రాజా వంశస్థులకు చెందిన ఆస్తులను కట్టడాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేయలేదన్నారు. గద్వాల సంస్థానానికి ఉన్న అపురూపమైన బలమైన పురాతన కట్టడాలని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ కుటుంబాల వెంట సీనియర్ సిటిజన్ ఫోరం పురాతన కట్టడాల పరిరక్షణ సమితి అధ్యక్షులు మోహన్ రావు అఖిలపక్ష కమిటీ జిల్లా అధ్యక్షుడు నాగరదొడ్డి వెంకటరాములు సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిపత్‌కు ఎంపికైన అభ్యర్థులకు సన్మానం

**రేవల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు అగ్నిపత్‌కి ఎంపిక అయిన సందర్భంగా వారిని బుధవారం గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరేష్ కుమార్, సిబ్బంది సన్మానించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా సరైన మార్గం ఎంచుకొని ముందుకు వెళ్లాలని కోరుతూ, అందరూ కూడా క్రమశిక్షణతో మెలగాలని గోపాల్ పేట్ మండల యువతను ఎస్ ఐ నరేష్ కుమార్ కోరారు.

## మహిళపై దాడికి వ్యతిరేకంగా నిరసన




**అచ్చంపేట ఏప్రిల్ 2 జనం సాక్షి :** ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయ దర్శనానికి వచ్చిన మహిళపై జరిగిన దారుణమైన సామూహిక అత్యాచార సంఘటను నిరసిస్తూ డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ అమ్రాబాద్ మండల శాఖ అధ్యక్షుడు కే.భీమయ్య, ప్రధాన కార్యదర్శి బి.శివలింగం ఆధ్వర్యంలో అమ్రాబాద్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపట్టారు. అఘాయిత్యానికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి డీటిఎఫ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు కే.ఎల్లయ్య ఐ.విజయమోహన్ ,పరశయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు

**రేవల్లి, మార్చి 02 (జనంసాక్షి) :** హైదరాబాద్ హెచ్‌సీయు సంఘటనకు సంబంధించి హైదరాబాద్ ధర్నాకు వెళున్నారని గోపాల్ పేట పోలీసులు బుధవారం ఉదయం బీజేవైఎం గోపాల్ పేట్ మండల అధ్యక్షుడు ఏ. శివ, ఉపాధ్యక్షుడు రాములు, సోషల్ మీడియా ఇన్చార్జి గణేష్ లను ముందస్తు అరెస్టు చేశారు.





## పథకాల అమలుపై ఎమ్మెల్యే వంశీకృష్ణ రివ్యూ

**అచ్చంపేట ఏప్రిల్ 2 జనం సాక్షి :**
నియోజకవర్గ పరిధిలోని పరిధిలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, తాగు నీరు, వివిధ అంశాలపై చర్చించారు. తగు సూచనలు జారీ చేశారు . ఈ కార్యక్రమంలో అచ్చంపేట, అమ్రాబాద్, పదర, బల్మూర్, లింగాల, ఉప్పునుంతల, ఊర్కొండ, వంగూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



**కృష్ణ, ఏప్రిల్ 02 (జనం సాక్షి):**
నారాయణపేటలో ఈ నెల 5న జరిగే గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహా సభలను విజయవంతం చేయాలని అ సంఘం నాయకులు కోరారు. బుధవారం కృష్ణ మండలంలోని గుడేబల్లూర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ గోడ పత్రికను ఆవిష్కరిం చారు. కార్మికులకు మల్టీపర్పస్ జీవో 51 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఏ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ ఘట్టో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు హుసేనప్ప, ఎల్లప్ప, వెంకటేష్, సాబెమ్మ మహదేవమ్మ పద్మమ్మ హుసేనమ్మ నరసింహులు, శ్రీను, లక్ష్మన్న,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ఇచ్చేది కేంద్రం

**- కృష్ణ బిజెపి నాయకులు**

**కృష్ణ, ఎప్రిల్ 02 (జనం సాక్షి):**
రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం మేము ఇస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గొప్పలు చెబుతున్నారని, ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అని కృష్ణ మండల బిజెపి నాయకులు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర గౌడ్ ఆయన మాట్లాడుతూ రేషన్ షాప్‌ల ద్వారా తెలంగాణలో అందిస్తున్న సన్న బియ్యం ఖర్చు అంతా కేంద్రమే భరిస్తుందన్నారు. కేంద్రం కిలో బియ్యానికి కేంద్రం 40 రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది పది రూపాయలు మాత్రమే అని అన్నారు. ఇకనైనా రేషన్ కార్డు పై ప్రధానమంత్రి మోడీ ఫోటో పెట్టాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, అధ్యక్షులు నల్లే నరసప్ప, ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర, మజ్జిగ సురేష్ ,జె హుస్సేనప్ప, ప్రభుత్వం కు డిమాండ్ చేశారు.




## శ్రీరామ నవమికి రావాలని ఎమ్మెల్సీ కవితకు ఆహ్వానం



**తూప్రాన్ ఏప్రిల్ 2(జనం సాక్షి):** మనోహరాబాద్ మండలం కూచారంలో ఈ నెల 6, 12 తేదీలలో జరగనున్న శ్రీరామనవమి , హనుమజ్జయంతి ఉత్సవాలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి, నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ఆహ్వానించినట్లు కూచారం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాసరి నరేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉదయ్ రంజన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిని ఉదయ్ రంజన్ గౌడ్, అర్కల రమేష్ ముదిరాజ్, యావపురం కృష్ణ, ప్రేమ్, మురళి, సంఖ్య శ్రీకాంత్, రాజు నాయక్, నారం శివ పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారుడుని అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు ఏప్రిల్ 2(జనంసాక్షి)** కబడ్డీ క్రీడా పోటీలో అద్భుతమైన ప్రతిభ చూపిస్తూ రాష్ట్రస్థాయి శిక్షణకు ఎంపికైన కబడ్డీ క్రీడాకారుని ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. అమీన్పూర్ మున్సిపాలిటీకి చెందిన సారా అర్జున్ ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించి.. రాష్ట్ర స్థాయి కబడ్డీ కబడ్డీ శిక్షణకు ఎంపికయ్యారు. తన విజయానికి సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎం.ఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని యువ క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారుడు పండు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 జనంసాక్షి** అర్హులందరూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సూచించారు. బుధవారం నాడు స్థానిక సంస్థల ఛాంబర్లో రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. పథకానికి సంబంధించిన ముఖ్యమైన తేదీలు, ఇతర విధివిధానాల గురించి కమిటీ సమావేశంలో చర్చించారు. దరఖాస్తు గడువును ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి జిల్లాలోని అర్హులైన వారు నేరుగా ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలకు వచ్చి దరఖాస్తు చేసుకునేలా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తు ఫారంలను అందుబాటులో ఉంచాలన్నారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అక్బర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్జాలుద్దీన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను నిలదీసిన ప్రజలు



**ఝరాసంగం, ఏప్రిల్ 2(జనం సాక్షి):** అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తామని చెప్పి కేవలం రేషన్ కార్డు ఉన్నవారికే పంపిణీ చేయడం ఏమిటని తహాశీల్దార్ తిరుమలరావును ప్రజాపాలన,గ్రామ సభల్లో కొత్తగా దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు నిలదీశారు. బుధవారం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో పౌరసరఫరాల శాఖ ద్వారా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సొసైటీ చైర్మన్ గౌసోద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం 30 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేశామంటూ బ్యానర్లో ఉంది కదా మరి మాకేందుకు కొత్తరేషన్ కార్డులు ఇవ్వలేదంటూ అధికారులను ప్రశ్నించారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రజలు అధికారులను నిలదీతలతో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీతో పరిస్థితి కొంత సమసిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా ఆహార భద్రతను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అమలులో వస్తున్న సమస్యలు ప్రజల అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.త్వరలోనే అందరికి కొత్త రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యన్ని కూడా పంపిణీ చేసేలా కృషి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహాశీల్దార్ యాసిన్ ఖాన్,ఆర్.ఐ రామరావు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, మాజీ ఎంపీటీసీ శంకర్ పాటిల్,నాయకులు రాజుస్వామి, వేణుగోపాల్ రెడ్డి, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ఐఎన్టిఎస్ఓ ఒలంపియాడ్ ఫలితాల్లో

## చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**మక్తల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐఎన్టిఎస్ఓ నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలలో 83 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో కావ్య నాయక్ 6వ తరగతి జిటిఎస్ఓలో మొదటి స్థానం సాధించి ట్యాబ్ ను సొంతం చేసుకుంది. అలాగే రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ స్థానాలను సైతం సాధించి గోల్డ్ మెడలను సర్టిఫికెట్లను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. పాఠశాల డైరెక్టర్ మల్లెలపాటి శ్రీధర్ శ్రీవిద్య విద్యార్థులను ఎంతో అభినందించారు. అలాగే ఏజీఎం భాస్కర్ రెడ్డి ఇటువంటి ప్రభంజన ఫలితాలు ఒక్క శ్రీ చైతన్య పాఠశాలలకే సాధ్యమని విద్యార్థులను అభినందించారు. అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘుబాబు, డీన్ రఘు, ప్రైమరీ ఇన్చార్జ్ జ్యోతి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అర్చన ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం రుణాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

- ఎంపీడీఓ రహమతుద్దీన్



**మాగనూర్(జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం రుణాలకు దరఖాస్తుల గడువు పొడగించారని ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని ఎంపీడీఓ రహమతుద్దీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ,ఎస్ టి,బిసి,మైనారిటీ,ఈ బిసి వర్గాలకు చెందిన కార్పొరేషన్ లోన్స్ గురించి ఈనెల 14 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకో వచ్చునని తెలిపారు. అప్లై చేసుకున్న వాళ్ళు ఆన్లైన్ ఫామ్ వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ జిరాక్స్ చేయించి ప్రజా పాలన కేంద్రం ఎంపీడీఓ ఆఫీస్లో ఇవ్వాలనీ సూచించారు. ఎవరికైనా ఆన్లైన్లో సమస్య ఉంటే మ్యానువల్ ఫామ్ పూర్తి చేసి ఎంపీడీవో ఆఫీస్ లో సమర్పించాలని తెలిపారు.

## గొప్ప తెలుగు అనువాదకులుగా అజిజుర్ రహ్మాన్

- రంజాన్ పండుగ పరమార్థ వివరణతో పలువురు



**మక్తల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** అసిజుర్ రహ్మాన్ తెలుగు అనువాదకులు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని మొల్ల వీధిలో ముజాయి ఆధ్వర్యంలో నిర్వహించిన గెట్ టుగెదర్ సర్వమత సమ్మేళన కార్యక్రమానికి అజీజుర్ రహ్మాన్ ముఖ్య వక్తగా పాల్గొంటూ ప్రసంగించారు. రంజాన్ పండుగ పరమార్థం గురించి తెలుగు అనువాదకులు అజిజూర్ రహమాన్ గొప్పగా వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూ సోదరులు మహమ్మదీయ సోదరులు అందరూ పాల్గొని దిగ్విజయం గావించారు. అనంతరం రంజాన్ మాస సందర్భంగా స్వీట్స్ ను పంచుకొని ప్రేమానుభూతితో ఆనంద పరవశులయ్యారు.

## బస్సు- బైకు ఢీ

ఒకరు మృతి - మరొకరికి గాయాలు



**జోగిపేట ఏప్రిల్2( జనం సాక్షి)** బస్సు బైక్ ఢీ కొని ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన అందోల్ మండలం అన్నాసాగర్ క్రాసింగ్ వద్ద బుధవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం అందోల్ నుండి కిచ్చన్నపల్లి బైక్ పై వెళ్తున్న యువకులు నారాయణఖేడ్ నుండి హైదరాబాద్ వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు బస్సు బైక్‌ను ఢీకొనడంతో బైక్ పై ప్రయాణిస్తున్న మద్దూరి అనిల్ 25 అక్కడికక్కడే మృతిచెందాడు. కుమ్మరి అనిల్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆయనను హుటా హుటిన జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై ఉద్యమిద్దాం



**- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్**

**చేర్యాల(జనంసాక్షి) ఏప్రిల్ 02 :** సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకై నేటి యువత పోరాడాలని తెలంగాణా కల్లు గీత కార్మిక సంఘం సిద్ధిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం అరుణ్ మాట్లాడుతూ ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టి మొగలుల సైన్యంపై తిరగబడి విజయం సాధించి ప్రజలకు మంచి పాలన అందించాడన్నారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేని పక్షంలో సర్వాయి పాపన్న స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ చేర్యాల మండల అధ్యక్షులు అణగోని నర్సింలు, కార్యదర్శులు అకుల కనకయ్య, చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దులు గౌడ్, కేజీకేఎస్ చేర్యాల పట్టణ గౌరవాధ్యక్షులు అంబాల రాములు గౌడ్, కేజీకేఎస్ చేర్యాల పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, కేజీకేఎస్ నాయకులు గొట్టిపర్తి రాజు, పచ్చిమడ్ల సత్తయ్య,గుడాల రాజయ్య, అంబటి గోపాల్ ,గుడాల ఐలయ్య, పోతుగంటి యాదగిరి,బుడిగే సత్తయ్య , నేరెళ్ళ నరేష్,బుడిగె శ్రీనివాస్, బూడిద చేందు,బూడిగే వెంకటేష్,రమేశ్, తాళ్ళపల్లి, పొతుగంటి రమేశ్, వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు కుర్చీలు బహుకరణ

**చిన్నశంకరంపేట ఏప్రిల్ 2( జనం సాక్షి)**

చిన్న శంకరంపేట మండల పంచాయతీ కి చెందిన కుర్మపల్లి అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు ఎన్నారై చిన్న శంకరంపేట నివాసి కంజర్ల చంద్రశేఖర్ బుధవారం పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు కుర్చీలు బహూకరించారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ, తాను ప్రభుత్వ పాఠశాలలో చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. తాన్ సంపాదించిన దానిలో కొంత డబ్బులు పేద వర్గానికి విద్యార్థులకు అందించాలని సంకల్పనతో నేడు ఈ కుర్చీలు బహుకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కోడూరి రేణుక, నిద్రపోయిన స్వామి, బుర్రప్ప రాజు, తదితరులు ఉన్నారు.

## లంబాడీల హామీలు అమలు చేయాలి

**- జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాజామాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్**



**నంగునూరు ఏప్రిల్ 2 జనం సాక్షి**

లంబాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాజామాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఆయన మాట్లాడుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి పిలుపు మేరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడి వెళ్లకుండా పోలీసులు గిరిజన సంఘ నాయకులను ముందస్తు అరెస్టులు చేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావొస్తున్న లంబాడీలకు ఎన్నికల్లోఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. ప్రజాపాలన ముసుగు లో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, తగిన బుద్ధి చెప్పుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మహిళలకు రక్షణ కల్పించడంలో సర్కార్ విఫలం

**- బీఆర్ఎస్ మహిళా నేత నందిమల్ల శారద**

**వనపర్తి, ఏప్రిల్ 2 (జనంసాక్షి):**

రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై లైంగిక దాడులు దాడులు పెరిగాయని, శాంతిభద్రతలు కాపాడడంలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద ధ్వజమెత్తారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు.

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ అత్యాచార సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఊరుకొండ అంజనేయ స్వామిని దర్శించుకొన్న మహిళపై దుండగులు అత్యాచారం చేయడం దారుణమని అన్నారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ



**నంగునూరు ఏప్రిల్ 2 జనం సాక్షి**

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంనికి చెందిన చేప్యాల అమరేష్ వారి తండ్రి కీర్తిశేషులు చెప్యాల నర్సయ్య జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థులందరికీ స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేశారు. తాజా మాజా సర్పంచ్ ఏల లత కృష్ణ, ప్రధానోపాధ్యాయులు సుష్మంత్, ఎస్ఎంసి చైర్మన్ భార్గవి,భాను నర్సింలు, పర్ష రాములు, యాదగిరి లక్ష్మణ్, భాను,గోపాల్,సుధాకర్ అభినయ్, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు నిరసన.. నిలిచిన భగీరథ నీటి సరఫరా

**న్యాల్ కల్, ఏప్రిల్ 02, (జనం సాక్షి) :**



మిషన్ భగీరథ కార్మికుల నిరసన రెండవ రోజు బుధవారం యధావిధిగా కొనసాగడంతో భగీరథ నీటి సరఫరా నిలిచి పోయింది. 8 నెలలుగా గౌరవ వేతనాలు అందక పోవడంతో మండలంలోని రాఘవపూర్ మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద కార్మికులు ధర్నా చేపట్టారు. 25 గురు కార్మికులు విధులను బహిష్కరించడంతో న్యాల్ కల్, ఝురాసంఘం మండలాల్లోని 75 గ్రామాల్లో నీటి సరఫరా నిలిచి పోయింది. సంబంధిత అధికారులు భగీరథ కాంట్రాక్ట్ తో చర్చించి వెంటనే గౌరవ వేతనాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన విరమించే ప్రసక్తే లేదని కార్మికులు స్పష్టం చేశారు. ఆందోళన చేపట్టిన వారిలో రాములు, గోపాల్ రెడ్డి, బిచ్చప్ప, రాకేష్, నర్సింలు, కృష్ణ, సురేష్, శ్రీపాల్ రెడ్డి, రాజు, తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

**- మైక్ సెట్, డ్రమ్స్,గజ్జలు బహుకరణ**

**- పలువురు అభినందన**



**చేర్యాల ఏప్రిల్ 02 (జనంసాక్షి) :**

తాము చదువుకున్న పాఠశాలలో 1992 ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులు మైక్ సెట్, డ్రమ్స్,గజ్జలు బహుకరణ చేశారు. ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకుంటూ పూర్వ విద్యార్థులు అందరూ తమకు తోచినంత సహాయం చేసి ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని తెలుపుతూ బహుకరణ చేసి భవిష్యత్తులో పాఠశాలలకు ఎలాంటి అవసరం ఉన్న తామున్నామనే భరోసాను విద్యార్థులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ పంచాక్షరి వంగర వేణుగోపాల్, వీరబత్తిని రమేష్, బురగో తిరుపతి గౌడ్, ఇప్పకాయల భాస్కర్, కాసుల రవి, కొంగరి శ్రీధర్, పుట్టరాజు, దొంతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**కొమురవెల్లి, ఏప్రిల్ 2, జనం సాక్షి**



మృతురాలి కుటుంబానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి బుధవారం నాడు ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని గౌరయపల్లి గ్రామానికి చెందిన నల్ల రామవ్వ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. బొంగు రాజేందర్ రెడ్డి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. గౌరయపల్లికి చెందిన నరెడ్ల రఘురెడ్డి నిల చంద్రం దొంతరబోయిన బాబు తదూరి అశోక్ మాట్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ప్రారంభించిన సుహాసిని రెడ్డి, నర్సారెడ్డి

**తూప్రాన్ మార్చి 2 (జనం సాక్షి):**

మండల కేంద్రమైన మనోహరాబాద్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి పాల్గొని సన్న బియ్యం పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, ఆర్డీవో జయచంద్ర రెడ్డి, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి రేకల కృష్ణా గౌడ్, మండల ఉపసర్పంచలపురం మాజీ అధ్యక్షులు బక్క సత్యనారాయణ గౌడ్ , శోభన్ రాజ్ గౌడ్, విట్టల్ రెడ్డి, రమేష్ గౌడ్, పవన్ ,సంతోష్ ,దశరథ్, నాచారం అశోక్, పెంట గౌడ్ ,సత్యనారాయణ గౌడ్, రాజు, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు





## ఇసుక డంపు స్వాధీనం

**కోహెడ ఏప్రిల్ 02 (జనం సాక్షి):**
అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని ఆరేపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా సుమారు 8 టన్నుల ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారంపై కోహెడ పోలీసులు వెళ్లి డంపును స్వాధీనం చేసుకోన్నారు. తదుపరి తగిన చర్యల గురించి తహశీల్దార్‌కు అప్పగించామని అలాగే ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకొని సదరు వాహనాలను ప్రభుత్వానికి అప్పగిస్తామని ఎస్సై పుల్లా అభిలాష్ అన్నారు.

## సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**- వీరన్న పేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి**



**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 02 :** పేద వారికి సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ గొప్ప వరం అని వీరన్న పేట తాజా మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలు రేక్కాడనిదే డొక్కాడని పరిస్థితుల్లో వైద్యానికి అప్పులు చేసి ప్రాణాలు కాపాడుకుంటున్నారు. చేసిన అప్పుల నుండి ఎంతో కొంత ఊరట సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తుంది. గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో అయిన బిల్లును సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్నా పొన్నేబోయిన బాబుకి అక్షరాల 25 వేల రూపాయలు చెక్కు రావడంతో లబ్ధిదారునికి అందజేశారు.

## 4న మెదక్‌లో విద్యుత్ గ్రీవెన్స్ డే

**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2 (జనం సాక్షి ):**
విద్యుత్ వినియోగదారుల సమస్యలపై మెదక్ పట్టణంలోని జిల్లా విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 4న సి.జి.ఆర్ .ఎఫ్ (కస్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ ఫోరమ్ ) హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్టు మెదక్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ శంకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి హజరయ్యేవారు ఆధార్ కార్డు, కరెంటు బిల్లు రసీదు తీసుకొని రావాలని పేర్కొన్నారు. 4న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు చెప్పారు. మెదక్ డివిజన్, తూప్రాన్ డివిజన్ పరిధి లోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అండ

**జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్**

**కొండాపూర్ ఏప్రిల్ 2 (జనం సాక్షి)**
వివిధ కారణాల చేత ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గౌండ్ల ప్రశాంత్ గౌడ్ అన్నారు. బుధవారం కొండాపూర్ మండలంలోని తొగర్ పల్లి గ్రామానికి చెందిన మన్నే ప్రభు రూ. 60 వేలు, చిత్తారి మల్లేశ్వరి రూ. 50, వేలు, లక్ష్మణ్ రూ.16 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ ఎన్ఓసి చెక్కులను టీజిఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు సహకారంతో జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి



పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ కారణాల చేత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నగేష్ పంతులు, సురేష్, మల్లేష్, రవి పాల్గొన్నారు.

## కేరళ స్కూల్ విద్యార్థికి నవోదయ సీటు



**హుస్నాబాద్, ఏప్రిల్02(జనంసాక్షి)**
కేరళ స్కూల్ విద్యార్థి నవోదయ సీటును సంపాదించాడు. స్థానిక కేరళ ఇ/మీ హై స్కూల్ హుస్నాబాద్‌కు చెందిన విద్యార్థి గోరంటాల హర్షవర్ధన్ 5వ తరగతి చదువుతూ ఆరో తరగతిలో ప్రవేశానికి చొప్ప దండి నవోదయ పాఠశాలలో సీటు సాధించడం జరిగిందని పాఠశాల చైర్మన్, ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ అల్లే శైలేందర్ ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్, ఆర్. వెంకటేష్ తల్లిదండ్రులు అరుణ్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించారు.

## హెచ్‌సియు భూముల వేలం పాటను ఆపాలి




**కొమురవెల్లి, ఏప్రిల్ 2, (జనం సాక్షి)**
హెచ్‌సియు భూముల వేలం పాటను ఆపాలని సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా మండల కమిటీ సభ్యులు బద్దిపడిగ కృష్ణారెడ్డి ఉల్లంపల్లి సాయిలు తాడూరి మల్లేశం సార్ల యాదయ్య కనుగుల రాజు తాడురి నరేష్ మ్యకల కృపాకర్ ఎస్ ఎఫ్ ఐ డివిజన్ మండల కార్యదర్శులు తాడూరి భరత్ కుమార్ కర్రోల లెనిన్ రాజ్ కొమ్ము చందు సాయి ఎదులా సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను జయప్రదం చేయాలి



**- భవన నిర్మాణ కార్మిక సంఘం**

**కొమురవేల్లి, ఏప్రిల్ 02, జనం సాక్షి :**
భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరి ష్కారం కోసం ఈనెల 3వ తేదీన సిద్దిపేట పట్టణంలోని శ్రామిక భవన్ లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని టీ.ఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొమురవేల్లి, ఐనాపూర్, రాంసాగర్ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భవన నిర్మాణ గుర్తింపు కార్డు కలిగిన ప్రతీ కార్మికుల పిల్లల వివాహానికి ప్రస్తుతం ఇస్తున్న రూ.30 వేలు కాకుండా కళ్యాణలక్ష్మి మాదిరిగా రూ. ఒక లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుడిక్యాల బాల్ మోహన్, జిల్లా నాయకుడు ఈరి భూమయ్య, మల్లం అంజయ్య, బియ్య బాలరాజు, కొమ్ము కనకయ్య, గజ్జల సురేందర్, కొంక ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తం

**చారకొండ ఎస్సై శంషుద్దీన్**

**చారకొండ, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** సైబర్ నేరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శంషోద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటి పోలీసింగ్, సైబర్ నేరాలపై ఎస్ఐ శంషోద్దీన్ ఆధ్వర్యం లో బుధవారం మండంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి అవగాహన కల్పించాలరు ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు ఎవరైన సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వ్యక్తిగత, బ్యాంకు, ఆధార్ కార్డు, ఓటీపీ తదితర వివరాలను అడిగితే చెపొద్దని అన్నారు. బహుమతులు గెలుచుకొన్నారని, ఈమెయిల్, మెసేజ్ లకు స్పందించ వద్దన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఏలాంటి రుణాలు తీస కోవద్దని ఆన్ లైన్ బెట్టిం గులకు పాల్పడితే మోసపోతారని అన్నారు. హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, కానిస్టేబుళ్లు శేఖర్, జంగయ్య, సరిత, స్వప్న పాల్గొన్నారు.



# 'స్థానిక' ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి

**- మాజీ ఎమ్మెల్యే చింతల**




**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2, (జనం సాక్షి):** బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని జిల్లా ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ పిలుపునిచ్చారు. బుధవారం నారాయణపేటలో బిజెపి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా బిజెపి అధ్యక్షుడు కె.సత్య యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న చింతల రామచంద్రారెడ్డి,నాగురావు నామాజీ మాట్లాడుతూ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను,రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీని పటిష్టం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల్లో పాగా వేసి రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగుర వేయాలని అన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ దినోత్సవం, అంబేత్కర్ జయంతినీ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ బిజెపి రాష్ట్ర నాయకులు రతంగ్ పాండు రెడ్డి,,కొండయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, ప్రతాప రెడ్డి, రవికుమార్ ,కేంచే శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు జిల్లా కౌన్సిల్ మెంబర్లు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పని కల్పించాలి : వ్యకాసం



**వీపనగండ్ల, ఏప్రిల్ (జనం సాక్షి)** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఉపాధి హామీ కూలీలను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మేకల ఆంజనేయులు కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఆర్థిక సంవత్సరం వచ్చి రెండు రోజుల లోనే కేంద్ర ప్రభుత్వం పెట్టిన కొత్త నిబంధనల మూలంగా 14 గ్రామపంచాయతీలు ఉన్నప్పటికీ ఒక్క సంపత్ రావు పల్లి గ్రామంలోనే ఉపాధి హామీ పని నిర్వహించారని అన్నారు.

మిగతా 13 జీపీలలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పెట్టిన నిబంధనలు వర్తించక రెండు రోజుల నుంచి కూలీలు పనులకు వెళ్లడం లేదని అలాంటప్పుడు వాళ్ళ కుటుంబ జీవనోపాధి ఎలా సాధ్యమవుతు ందని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి హామీ పనులు కల్పించకపోవడం వలన కూలీలు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారికి వెంటనే పని కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలీకి ఉపాధి చట్టం ప్రకారంగా కూలీ భృతి కింద 307 రూపాయలు చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను జిల్లా కలెక్టర్‌కు వివరిస్తామని అన్నారు.

## గ్రామ, గ్రామాన రామ గ్రామోత్సవం



**కృష్ణ, ఏప్రిల్ 2 (జనం సాక్షి):** మండలం విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్య ంలో, గ్రామ గ్రామన శ్రీ రామ గ్రామోత్సవం నిర్వహించనున్నారు. శ్రీ రామ కళ్యాణ ఏర్పాట్లను బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహా సంయోజక్ భీమేష్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్య నారాయణ గౌడ్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. రామ కార్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## మున్సిపల్ నోటీసు ప్రకారం కొత్త బావి పూడ్చివేత

**- మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.వేణుగోపాల్**



**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 2(జనంసాక్షి)** మున్సిపల్ నోటీసు ప్రకారం కొత్త బావి పూడ్చివేత జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.వేణుగోపాల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని చింతలపేట నందు కొత్త బావినీ గద్వాల్ మున్సిపల్ పురపాలిక సంఘం వారు కొత్త బావి నిరుపయోగంగా ప్రహారి గోడ లేకుండగా ప్రమాదకర స్థితిలో వున్నందున ప్రజలకు ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉందని, 7 రోజులలో కొత్త బావిని పూడ్చట ప్రహారి గోడ నిర్మాణము చేయగలరని నోటీసు ఇవ్వడం జరిగిందని, దాని దృష్టిలో ఉంచుకొని కొత్త బావిని పూడ్చామన్నారు. ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాలలో నేను ఇప్పటికీ ఎప్పటికీ ముందు ఉంటానని సహాయ సహకారం ఉంటుందని తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన పది పరీక్షలు



**చారకొండ, ఏప్రిల్ 2 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఈనెల 21 ప్రారంభమైన పది పరీక్షలు బుధవారం ప్రశాంతంగా విజయవంతంగా ముగిశాయని ఎంఈవో ఝాన్సీరాణి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 177 మంది విద్యార్థులు అన్ని పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. పరీక్షలు విజయవంతంగా ముగియడంతో విద్యార్థులు ఆనందోత్సవాలతో పరీక్ష కేంద్రం నుండి కేరింతలు కొట్టుకుంటు వెళ్లిపోయారు.

**ముగిసిన పదో తరగతి పరీక్షలు**

**మల్దకల్ ఏప్రిల్ 2(జనంసాక్షి)** మండల కేంద్రంలోని పదో తరగతి పరీక్షలుగత నెల21 తేదీన ప్రారంభమై బుధవారం తో ముగిశాయి. గురువారం మల్దకల్,బిజ్వారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒకేషనల్ పరీక్ష జరుగుతుంది. అమరవాయి,ఎల్కూరు,విఠలాపురం పాల్వాయి,కుర్తి రావులచెరువు,తాటికుంట, మద్దెలబండ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పరీక్షలు రాశారు.మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి: సిఐటియు



**వీపనగండ్ల, ఏప్రిల్ 3 (జనం సాక్షి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాడు సీఐటీయూ ఆధ్వర్యంలో వీపనగండ్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బస్టాండ్ ఆవరణలో సిఐటియు మండల నాయకులు జక్కుల ఆశన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా మే 20న దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, సిఐటియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహావిష్కరణపై సమీక్షా సమావేశం



**బిజినేపల్లి ఏప్రిల్ 2 జనం సాక్షి:** మండల కేంద్రంలో ఏప్రిల్ 9న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని విగ్రహా ఆవిష్కరణ చేపట్టేందుకు చేపట్టాల్సిన కార్యచరణపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు విగ్రహా అవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంజేఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చేయనంత గొప్పగా మహానీయుడు పూలే విగ్రహా ఆవిష్కరణకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని ముక్తకంఠంతో తెలిపారు. మౌలిక సదుపాయాపై చర్చించారు. కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్, బీసీ నాయకులు గంగనమోని కిరణ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రాజు గౌడ్, మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అల్లోజి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిన్నయ్య, శాలివాహన జిల్లా అధ్యక్షులు రఘుబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు తదితరులు ఉన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ పోరాట పటిమ ఆదర్శం



సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ సంతోష్



సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి





నివాళులర్పించిన ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 2 (జనం సాక్షి)**

బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సి సంక్షేమ శాఖ అధికారిని సరోజ,వివిధ శాఖల అధికారులు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తిలో సర్దార్ పాపన్న విగ్రహం ఆవిష్కరిస్తాం**

**వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 జనంసాక్షి**

వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో సర్దార్ సర్వాయి పాపన్న నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూవనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి నేతృత్వంలో వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రారంభోత్సవానికి నోచుకోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ చేస్తామని, కొంతమంది అడ్డుకుంటూ రాజకీయాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా గౌడ సంఘం నాయకులు సురేష్ గౌడ్, పి రమేష్ గౌడ్, గౌడ, గీత కార్మిక సంఘం కళ్ళు సొసైటీ అధ్యక్షులు రామస్వామి గౌడ్, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన ప్రజావాగయకరుడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజారాం ప్రకాష్ సర్దార్ సర్వాయి పాపన్న విశిష్టత ఆయన చేసిన సేవలను పాటల రూపంలో అద్భుతంగా తన కళ నైపుణ్యాన్ని ప్రదర్శించారు .

**సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి**

**అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్**

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్2, (జనం సాక్షి):**

బడుగు బలహీ నవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమ ను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి నిర్వహించారు. బీసీ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ రషీద్, గౌడ సంఘం నాయకులు సతీష్ గౌడ్



గురునాథ్ గౌడ్ శ్యాం సుందర్ గౌడ్ చంద్రశేఖర్ గౌడ్ శేఖర్ గౌడ్, భరత్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ ,శివకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 02 జనంసాక్షి**

వనపర్తి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి నియోజకవర్గం సతీష్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**సాయుధ పోరాటాల యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**

**- ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి**

**ఖిల్లా ఖిల్లా ఘనపురం 02, ఏప్రిల్, (జనం సాక్షి) :**

సాయుధ పోరాటాల యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి అన్నారు. ఖిల్లా ఘనపురం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వా వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రం లోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పాల్గొనిఘనంగా నివాళాలు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, వెంకట్రావు, మురళి దర్ రెడ్డి, గౌడ సంగం మండల అధ్యక్షులు చిన్న ఆంజనేయులు గౌడ్, సింగల్ విండో వైస్ చెర్మన్ క్యామ రాజు, రవి నాయక్, ఆగారం ప్రకాష్ ,రాజు గౌడ్,కృష్ణయ్య గౌడ్, షాపూర్ ఆంజనేయులు గౌడ్,మునుగాల బాబు పాల్గొన్నారు.

**సర్దార్ పాపన్న ఆశయ సాధనాలను కొనసాగిద్దాం**

**గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి నరసింహ గౌడ్ పిలుపు**

**మక్తల్, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**

తెలంగాణ రాజ్యస్థాపకుడు సర్దార్ పాపన్న ఆశయ సాధనాలను కొనసాగిద్దామని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం 315 వ వర్ధంతి సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొగల్ పాలకుల గుండెల్లో సింహ స్వప్నం వీరుడుగా సర్దార్ పాపన్న నిలిచాడని చెప్పారు. గ్రామ దేవతల ప్రాధాన్యతను పెంచి తెలంగాణ సంస్కృతిని చాటిన మహా వీరుడు ఆయన అని కొనియాడారు. లండన్ విక్టోరియా మ్యూజియంలో శాశ్వత శిలాశాసనంతో ప్రత్యేకంగా పుస్తకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రాంతాన్ని సర్దార్ పాపన్న 30 సంవత్సరాలు పాలించిన చరిత్ర ఉందని ఆయన చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని తన లక్ష్యాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. రాజరిక పాలన ఎవరి సొత్తు కాదని నిరూపించిన బహుజన వీరుడు దళిత బహుజన ఆరాధ్య దైవం సర్దార్ పాపన్న అని ఆయన కొనియాడారు. ఇలాంటి మహా వీరుడిని ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు అతీతంగా ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆయన కోరారు.

**కెటి దొడ్డిలో పాపన్న గౌడ్ వర్ధంతి**

**- నివాళులర్పించిన ఎమ్మెల్యే బండ్ల**

**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 2 (జనంసాక్షి)**

కెటి దొడ్డి మండల కేంద్రంలో మండల గౌడ సంఘం నాయకులు యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షులు పచ్చర్ల శ్రీధర్ గౌడ్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి గౌడ్ సంఘం నాయకులు కూడా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలను కొనసాగిం చాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంటా వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు,జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, తదితరులు పాల్గొన్నారు.

**గౌడ సంఘం ఆధ్వర్యంలో**

**కొమురవెల్లి ఏప్రిల్ 02, జనం సాక్షి :** మండల కేంద్రంలోని నూతన కమిటీ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్‌తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నూతన కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ గౌరవ అధ్యక్షులు బత్తిని యాదగిరి గౌడ్ దొడ్ల విష్ణుమూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశ్ పాండే**

**సంగారెడ్డి ప్రతినిధి,ఏప్రిల్ 2 (జనం సాక్షి)**

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే అన్నారు. బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షులు ద్వారకా రవి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేశ్వరరావు దేశ్ పాండే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు సాధించడానికి కృషి చేయాలన్నారు.

బహుజనుల కోసం పోరాటం చేసిన వీరుడు పాపన్న అని కొనియాడారు. పాపన్న అడుగుజాడల్లో నడుస్తూ బహుజనులు రాజ్యాధికారం చేపట్టాలని కోరారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్నకు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ రాజు గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు విట్టల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మందుల నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, మీనా గౌడ్ ,ద్వారకా శివ ,రాము, తేజశ్రీ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి నరసింహ గౌడ్ పిలుపు



సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులర్పించిన ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి



గౌడ సంఘం ఆధ్వర్యంలో

# 14 వరకు రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తులు

– జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకీదేవి



**నంగునూర్,ఏప్రిల్ 2 (జనం సాక్షి)**
రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులకు జిల్లా పంచాయతీరాజ్ అధికారి దేవకీదేవి అధికారులకు సూచనలు చేశారు. నంగునూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి రాజీ యువ వికాస పథకంపై అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కార్యాలయంలో పరిశీలించి ఇప్పటివరకు బీసీ కేటగిరిలో 119,ఇబీసీ కేటగిలా 6 ఎస్సీ కేటగిరిలో 21 దరఖాస్తు రావడం జరిగిందని మండలంలోని యువతి, యువకులు కూడా ఏప్రిల్ 14 లోపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మప్ప, ఎమ్మార్వో సరిత,ఎంపీఓ సత్యనారాయణ, పలు శాఖల మండలం అధికారులు, పలు గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, టిఏలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

**14 వరకు రాజీవ్ యువ వికాసంకు దరఖాస్తులు**

**- జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 2, (జనం సాక్షి):** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తుచేసుకునేదుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అద నపు కలెక్టర్ (లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్ తెలిపారు. బుధవారం ఎంపీడీవో, తహ సీల్దార్ లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ పలు సూచనలు చేశారు. ఆసక్తిగ ల యువతి, యువకులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. టెలీకా న్ఫరెన్స్ లో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ కలీల్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎంఏ రషీద్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండలంలో జై బాపుజై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర ప్రారంభం

**కోహెడ ఏప్రిల్ 03 :( జనం సాక్షి):** మండలం లోని వివిధ గ్రామాల లో బుధవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద ధర్మయ్య ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ పాదయాత్ర వరికోలు గ్రామం లో ఘనంగా ప్రారంభించి మండలం లోని రాంచంద్రాపూర్, వింజపల్లి మీదుగా ఎర్రగుంట పల్లి వరకు కొనసాగింది. ప్రతి గ్రామం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ జెండాలు పట్టుకొని గ్రామ వీధులు తిరుగుతూ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల, భారత రాజ్యాంగం పట్ల అవగాహన ను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ తనిఖీలు



**ఖిల్లా ఘనపురం 02 ఏప్రిల్, (జనం సాక్షి) :**
మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం సన్న రకం ఉచిత బియ్యం తీసుకోవచ్చని వాటి వివరాలు గ్రామలలో రేషన్ డీలర్లకు పంపించామని అన్నారు. ప్రభుత్వ విలువ ప్రకారం ఎకరాకు ఎంత ఇవ్వాలో అంతే భూ లబ్ది దారులకు ప్రభుత్వం అందిస్తుంది అని, పలు అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుగుణ, ఉప తాసిల్దార్ లక్ష్మీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకరణ్ పిఎస్‌కు వాటర్ డిస్పెన్సర్ ఏర్పాటు

- నరేన్ దేశ్ పాండే



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 2(జనం సాక్షి)**
కంది మండలంలోని ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌కు స్వచ్ఛంద సంస్థ ద్వారా నరేన్ దేశ్పాండే వాటర్ డిస్పెన్సర్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా నరేన్ దేశ్పాండే మాట్లాడుతూ ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌కు వాటర్ డిస్పెన్సర్ ఏర్పాటు చేయాలని అధికారుల కోరిక మేరకు అందజేయడం జరిగిందన్నారు. ఎండాకాలంలో ప్రజల దాహతి తీర్చడానికి ప్రస్తుత ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు నరేన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు బొర్రా ప్రవీణ్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, గిరిదర్ యాదవ్, పోలీస్ ఉన్నతాధికారి పాల్గొన్నారు.

## ప్రయాణ ప్రాంగణం ప్రారంభం




**హత్నూర, ఫిబ్రవరి 2 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామం బస్ స్టాప్ వద్ద సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ప్రయాణ ప్రాంగణాన్ని బుధవారం హానర్ ల్యాబ్ పరిశ్రమ సీనియర్ మేనేజర్ సుభాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. హానర్ ల్యాబ్ పరిశ్రమ యాజమాన్యం విడుదల చేసిన సిఎస్ఆర్ నిధులు రూ. 10 లక్షల వ్యయంతో గుండ్ల మాచునూర్ గేటు వద్ద నిర్మించిన బస్ స్టాండును ఆ పరిశ్రమ సీనియర్ మేనేజర్ సుభాష్ రెడ్డి,సిఎస్ఆర్ కార్పొరేట్ బృందంతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ ప్రజలు,ప్రయాణికులు హానర్ ల్యాబ్ పరిశ్రమ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరిసరాలను పరిశుభ్రం.. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



**బిజినేపల్లి ఏప్రిల్ 2 జనం సాక్షి :** మండలంలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రెండవ రోజు మంగనూరు గ్రామంలో పరిశుభ్రత పనులు చేశారు. కార్మికుల సాయంతో తీసి తట్టలతో ట్రాక్టర్లకు నింపి కాలువలను, ఆ చుట్టు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు, ఎన్ఎస్ఎస్ మొదటి యూనిట్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సి నాగరాజు, ఎన్ఎస్ఎస్ రెండవ యూనిట్ ప్రోగ్రాం అధికారి శివ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్న గౌడ్

- గీత సెల్ జిల్లా కన్వీనర్ కృష్ణ గౌడ్



**సదాశివపేట ఏప్రిల్ 2(జనం సాక్షి)**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న అని గీతా సెల్ జిల్లా కన్వీనర్ కృష్ణ గౌడ్ అన్నారు. సదాశివపేట పట్టణంలో జిల్లా ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 315వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ కోవూరి సంగమేశ్వర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్ రావు, బిజెపి నాయకులు శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ ,సారా కృష్ణ, అంబదాస్, శ్రీకాంత్ రాజ్, శివలింగం ,శ్రీశైలం పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

**సదాశివపేట ఏప్రిల్ 2(జనం సాక్షి)**
గ్రామంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామస్తులు బుధవారం నాడు గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో మిషన్ భగీరథ నీరు రానప్పుడు గ్రామ ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని ,దీని వల్ల వేసవికాలంలో గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా, గ్రామంలో గతంలో పనిచేసిన బోర్లకు మరమ్మతులు చేయించి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నరేష్ గౌడ్, నాగేష్, బాబు, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుల ఆరెస్టు అప్రజాస్వామికం

**- ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు సరిరాంనాయక్**

**చారకొండ, ఏప్రిల్ 2 (జనంసాక్షి)**




లంబాడా జాతికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి కేటాయించాలని లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో సీఎం ఇంటికి వెళ్తున్న మండల ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అప్రజాస్వామికమని ఎల్‌హెఎస్‌పీఎస్ మండల అధ్యక్షుడు నేనావత్ సరిరాంనాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పదించి లంబాడా జాతికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.